# ప్రజా అంచనాలపై శిక్షణ నమూనా

పాల్గొనువారు:

## డబ్ల్యు.డి.టి./పి.ఐ.ఏ.


**వాసన్**

**వాటర్‌షెడ్ సపోర్ట్ సర్వీసెస్ అండ్ యాక్టీవిటీస్ నెట్‌వర్కు**

**12-13-452, వీధి నెం.1, తార్నాక, సికింద్రాబాదు-500 017**

# ప్రజా అంచనాలపై శిక్షణ నమూనా

**లక్ష్యం:-**

☞ డబ్ల్యు.డి.టి.లు ప్రజ అంచనాలు తయారు చేసే విధానంపై శిక్షణలు నిర్వహిస్తారు.

**నేర్చుకునే ఉద్దేశాలు:-**

- వాటర్ షెడ్ ఉద్దేశాలు తెలుసుకుంటారు
- వాటర్‌షెడ్‌లోని పనులపై అవగాహన కలిగి వుంటారు
- ప్రజ అంచనాలు, తయారు చేసే పద్ధతి గురించి తెలుసుకుంటారు
- ప్రభుత్వ, ప్రజా అంచనాల తేడా గురించి తెలుసుకుంటారు

**విషయాలు:-**

- పరిచయాలు, శిక్షణ బాధ్యతలు, నియమాలు
- వాటర్‌షెడ్ ఉద్దేశాలు - పనులపై అవగాహన
- కార్యచరణ ప్రణాళికపై చర్చ
- ప్రజ అంచనాలు అంటే ఏమిటి
- అంచనాలు తయారు చేయు విధానం
- ప్రభుత్వ, ప్రజా అంచనాలకు తేడాలు

<u>సమయం: 3 రోజులు</u>

<u>పాల్గొనువారు: డబ్ల్యు.డి.టి., పి.ఐ.ఏ.డబ్ల్యు</u>

## సెషన్ :1

విషయం: ☞ పరిచయాలు - శిక్షణ బాధ్యత, నియమాలు

**పద్ధతి:** ✿ బెలూన్ ఆట

 ఒక్క గంట

కావలసిన మెటీరియల్: బెలూన్లు, దారం, ప్లాస్టిక్ టబ్, మార్కర్లు

**ఆట వివరణ:** బెలూన్లను గాలితో నింపి దారంతో కట్టి ప్లాస్టిక్ టబ్ (లేదా ఊదిన బెలూన్లను వేసే ఒక పాత్ర)లో బెలూన్లు వేసి హాలు మధ్యలో పెట్టాలి. పాల్గొనే వారి సభ్యుల పేర్లను ముందుగా ఫెసిలిటేటర్ సేకరించి బెలూన్లపై మార్కరు పెన్నుతో పెద్ద అక్షరాలు రాసి వుంచాలి. తరువాత సభ్యులందరికి ఒక్కొక్కరు ఒక్కొక్క బెలూన్ తీసుకొని దానిపై ఎవరి పేరైతే రాసివుందో ఆ వ్యక్తి దగ్గరకు వెళ్ళి పరిచయం చేసుకొని అతనికి సంబంధించి సాధ్యమైనంత తక్కువ సమయంలో ఎక్కువ సమాచారం అనగా ఉదా: అతడు / ఆమె అలవాట్లు, చదివిన పుస్తకాలు, కుటుంబ వివరాలు మొదలగునవి సేకరించమని అందరికి ఫెసిలిటేటర్ చెప్పాలి. 10 నిమిషాల నుండి 15 నిమిషాల సమయం కేటాయించాలి. తరువాత అందరిని వారి వారి స్థలాల్లో కూర్చోమని చెప్పి పరిచయం చేసుకున్న ఇద్దరిద్దరు ఒకరి గురించి ఇంకొకరు ప్లీనరిలో పరిచయం చేయాలి.

పరిచయాలు ముగిసిన తరువాత ఇలా పరిచయం చేసుకోవడం ఎలా అనిపించిందని సభ్యులను అడగాలి. సభ్యులు వారి అభిప్రాయాలు తెలిపిన తరువాత నియమాలు, బాధ్యతలు ఏర్పాటు చేయాలి.

**నియమాలు:** ఉదా: అందరూ సమయం పాటించాలి, ఆలస్యంగా వస్తే ఒక పాట పాడాలి. ఇంకా ఏమి నియమాలు ఉండాలి అని గ్రూపు సభ్యులను అడుగుతూ ఏర్పాటు చేయాలి.

**బాధ్యతలు:** 1. మోడరేటర్ 2. రిపోర్టింగ్ టీమ్

ప్రతిరోజు గ్రూపుకు ఒక మోడరేటర్ ఉండాలి. ఎవరుంటారు అని అడుగుతూ మూడు రోజులకు ముగ్గురు మోడరేటర్లను నియమించాలి.

**మోడరేటర్ చేయవలసిన పనులు:**

1.సభ్యులందరు సమయం పాటించేలా చూడాలి
2. సెషన్ జరిగే సమయంలో అందరూ పాల్గొంటున్నారా లేదా చూడాలి
3. సభ్యులందరికీ సమయం గుర్తు చేయాలి

**4.** చిన్న చిన్న గ్రూపులు అంటే ఇద్దరిద్దరు గుసగుసగా మాట్లాడకుండా చూడాలి

ప్రతిరోజు జరిగే చర్చలన్నింటిని రాయడానికి ఎవరుంటారు (ఇద్దరు చొప్పున ఉండాలి) ఫెసిలిటేటర్ గ్రూపు సభ్యులను అడుగుతూ మూడు రోజులకు రిపోర్టింగ్ టీంని నియమించాలి.

**రిపోర్టింగ్ టీం బాధ్యత:**

- శిక్షణలో జరిగిన విషయాలన్నింటిని ఏ పద్ధతిలో చర్చించామో నేర్చుకున్న అంశాల గురించి నివేదిక రూపంలో రాసి ప్రజెంట్ చేయాలి.

**ఫెసిలిటేటర్‌కు సూచనలు:**

- నివేదిక సమర్పణ అనంతరం గ్రూపు సభ్యులను నివేదికపై ఫీడ్‌బాక్ ఇమ్మని చెప్పాలి.
- ఫెసిలిటేటర్ కూడా నివేదిక సమర్పించిన టీంకు ఫీడ్‌బాక్ ఇవ్వాలి. వీటన్నిటిని ఒకసారి క్రోడీకరణ చేసి సెషన్ ముగించాలి.

## సెషన్ :2

విషయం: ☞ వాటర్‌షెడ్ ఉద్దేశాలు - అమలుపై అవగాహన

పద్ధతి: ✿ బ్రైన్ స్టార్మింగ్, జంబుల్ ఆట,

రెండు గంటలు

**కావలసిన మెటీరియల్:** బ్రౌన్‌షీట్లు, మార్కర్లు,

**రీడింగ్ మెటీరియల్:** వాటర్‌షెడ్ ఉద్దేశాల బ్రోచర్, జంబుల్ గేమ్ కార్డులు, వాటర్‌షెడ్ పనుల కలిగిన పోస్టర్లు

**వివరణ:** సభ్యులను చిన్న గ్రూపులుగా విభజించి తయారు చేసి పెట్టుకున్న జంబుల్ కార్డులను ఒక్కొక్క గ్రూపుకి ఇచ్చి వారిని వాటిలో ఉద్దేశాలు, పనులను విడివిడిగా గుర్తించి బ్రౌన్‌షీటుపై అతికించమని చెప్పాలి. గ్రూపు చర్చ ముగిసిన తరువాత ప్రజెంటేషన్స్ చేయించాలి. ఫెసిలిటేటర్ ఉద్దేశాలు, పనులకు తేడాలు గురించి వివరణ ఇవ్వాలి.

ముఖ్య ప్రశ్నలు:

1. వాటర్‌షెడ్ ఉద్దేశాలు ఏవి?
2. ఏ పనులు చేస్తే ఉత్పత్తి పెరుగుతుంది?

జవాబులు: ✉ వాటర్‌షెడ్ ఉద్దేశాల బ్రోచర్ చూడండి

పనులు గుర్తించి ఏ పనిద్వారా ఉత్పత్తి పెరుగుతుంది దానివలన ఎవరికి ఉపయోగపడుతుంది వాటి వలన వాటర్‌షెడ్ కార్యక్రమ ఉద్దేశాలు పనులకి సంబంధం వుందా? అన్న విషయాలు చర్చించేటట్లు ఫెసిలిటేటర్ చేయాలి. చర్చలలో అందరూ పాల్గొనేటట్లు చూడాలి.

## సెషన్ :3

విషయం: ☞ కార్యచరణ ప్రణాళికపై చర్చ

**పద్ధతి:** ✿ ప్లీనరి

 ఒకగంట

**కావలసిన మెటీరియల్:** బ్రౌన్‌షీట్లు, మార్కర్లు

**రీడింగ్ మెటీరియల్:** కార్యచరణ ప్రణాళజక కాపీలు

**వివరణ:** ముందు జరిగిన సెషన్‌లో గుర్తించిన పనులలో ఏ పనులు కార్యచరణ ప్రణాళికలో ఉన్నాయో చర్చించి వాటిపై అంచనాల గురించి చర్చచేయాలి.

**ముఖ్యప్రశ్నలు:** కార్యచరణ ప్రణాళికలో ఏ పనులు గుర్తించారు. పైన జరిగిన విషయాలన్నింటిని సమీకరణ చేయాలి. తరువాత అంచనాలు అంటే ఏమిటి తయారీపై ప్రారంభించాలి.

## సెషన్ :4

విషయం: ☞ ప్రజ అంచనాలు అంటే ఏమిటి?

**పద్ధతి:** ✿ ఫోర్ కార్నర్స్ ఎక్సర్‌సైజ్ (నాలుగు మూలల ఆట)

 రెండుగంటలు

**కావలసిన మెటీరియల్:** నాల్గు మూలలు అతికించడానికితయారు చేసిన షీట్లు డ్రాయింగ్ షీట్లు, గమ్, బ్రౌన్‌షీట్లు, మార్కర్లు, టేపు.

తయారు చేసుకోవలసిన షీట్లు:
1. ప్రభుత్వానికి తెల్సు, ప్రజలకు తెలియదు
2. ప్రభుత్వానికి తెలియదు, ప్రజలకు తెలియదు
3. ప్రజలకు తెలుసు, ప్రభుత్వానికి తెలియదు
4. ప్రభుత్వానికి తెలుసు, ప్రజలకు తెలుసు

ఇలా నాలుగు రకాల స్టేట్‌మెంట్స్‌ని డ్రాయింగ్ షీట్స్‌పై అందరికి కన్పించేట్లు డార్క్ కలర్స్ పెన్నులతో రాసి నాలుగు మూలల అంటించాలి. తరువాత సభ్యులను అవి చూడమని చెప్పి ఏ మూల వున్నా స్టేట్‌మెంట్‌తో వారు ఏకీభవిస్తారో అక్కడకు వెళ్ళి నిలబడమని చెప్పాలి. అలా నాలుగుమూలల సభ్యులు విడిపోయిన తరువాత ఒక్కొక్క కార్నర్ తీసుకొని ఎందుకు మీరు ఆ మూల స్టేట్‌మెంట్‌ని ఏకీభవిస్తున్నారు చర్చించాలి. అలా నాలుగు మూలల చర్చించి మధ్యలో చర్చ ఆపేసి కొంత చర్చించిన తరువాత మీ అభిప్రాయాలు ఏమైన మారినాయా మారినట్లయితే మూలలు మారమని చెప్పాలి.

ఫెసిలిటేటర్ అందరు చర్చలలో పాల్గొనేటట్లు చేస్తూ చర్చలు డైవర్ట్ అవ్వకుండా చూడాలి. సాధ్యమైనంత వరకు ప్రజలకి తెలుసు, ప్రభుత్వానికి తెలుసు అనే కార్డు వైపు వచ్చేటట్లు చేయాలి. గ్రూపు సభ్యులకు అర్థమయ్యేటట్లు కొన్ని ఉదాహరణలు ఇవ్వాలి ఉదా: ఇల్లు కట్టుకొనటానికి ఎవరు అంచనా వేసుకున్నారు? ఒక బావి తవ్వటానికి మొదలైనవి చెప్తూ అంచనాలు అంటే ఏమిటి అనేది సభ్యులకు తెలియచేయాలి.

**అంచనాలు అనగా:** ప్రజలు తమ అవసరమైన పనులకు స్వయంగా స్థానిక పద్ధతిలో అంచనా వేయడం

**ముఖ్య ప్రశ్నలు:** 1. అంచనాలు అంటే ఏమిటి?

**ఫెసిలిటేటర్‌కి సూచనలు:** సెషన్ ముగించే ముందు పై విషయాన్ని సమీకరణ చేసి తరువాత సెషన్ ప్రారంభించాలి.

## సెషన్ :5

విషయం: ☞ అంచనాలు తయారు చేయు విధానం

**పద్ధతి:** ✿ చిన్న గ్రూపుల చర్చ, బ్రైన్ స్టార్మింగ్

 ఒకటిన్నర రోజు

కావలసిన మెటీరియల్: మార్కర్లు, బ్రౌన్‌షీట్లు

అవసరమైన మెటీరియల్: కేస్ స్టడీలు, పనుల ఫార్మేట్స్ ఇతరములు

**వివరణ:** గ్రూపు సభ్యుల నుండి అంచనాలు చేయడానికి ఏమేమి సమాచారం వుండాలి అని ప్రశ్నించాలి? వారు చెప్పిన సమాధానలను (బౌన్ షీట్‌పై ఫెసిలిటేటర్ రాయాలి.

**ఉదా:** చేద్దాం అనుకున్న పని గురించి, ఏ పని చేద్దాం అనుకుంటున్నారు?, ఎక్కడ చేద్దాం అనుకుంటున్నారు ఆ పనికి అవసరమయ్యే వస్తువులేమిటి? సామాన్లు ఏమిటి? ఆ సామాన్లు / వస్తువులు ఎక్కడ ఎంతదూరంలో దొరకుతాయి? ఎంత ఖరీదులో? ఏ నాణ్యతలో? ఆ సామాన్లు / వస్తువులు మనకి ఎంత అవసరం? ఎన్ని కావాలి? (దీనికి, గ్రామంలో అనుభవం వున్న వ్యక్తి, మేస్త్రి, ఇంజనీర్‌ల సహాయం అవసరం)పని అమలు చేయాలంటే ఎంతమంది పనిచేయాలి? ఎన్ని రోజులు పనిచేయాలి?పని చేయగలిగిన వారు, గ్రామంలో ఉన్నారా?ఎంత కూలికి వస్తారు?

పైన పేర్కొన్న ప్రశ్నలన్నింటి సమాధానలు గ్రూపు సభ్యుల నుండి సేకరించి అన్నింటిని సమీకరణ చేయాలి దేనికైనా సమాధానం రాకపోతే ఫెసిలిటేటర్ చెప్పాలి. సమాధానాలన్నింటిని సిక్వెన్సిలో పెట్టాలి. పైన పేర్కొన్న ఉదా: ప్రశ్నల క్రమంలోనే సమాధానాలు రాసి పెట్టుకోవాలి.

ఈ విషయాలన్నింటిలో ప్రజలకు తెల్సినవి ఎన్ని? తెలియనవి ఎన్ని గుర్తించాలి. తెలియని విషయాలు దేనికి సంబంధించినవో గమనించి సాంకేతికపరమైన విషయాలకు సంబంధించినవి అయితే ఇంజనీరు సలహ తీసుకుని ప్రజల అంచనాలు తయారు చేసేటట్లు చెప్పాలి.

పైన తీసుకున్న సమాచారం ఆధారంగా ఫెసిలిటేటర్ ఉదా: ఒకపని తీసుకొని అంచనా తయారు చేసి చూపిస్తారు. మిగిలిన పనులు అంచనాలు ప్రాక్టీసు చేయిస్తారు.

**ముఖ్య ప్రశ్నలు:**

1. అంచనాలు తయారు చేసే పద్ధతి ఏంటి?
2. చేయడం వచ్చిందా ప్రజలతో చేయించగలరా?
3. అంచనాలు గురించి చెప్పగలరా?

**జవాబులు:**

1. పైన పేర్కొన్న విషయం అంతా గమనించాలి
2. చేసిన పని నమూనాలు మళ్ళీ చేయాలి

## సెషన్ :6

విషయం: ☞ ప్రజ ప్రభుత్వ అంచనాలకి తేడాలు

**పద్ధతి:** ✿ చిన్న గ్రూపుల చర్చ

 ఒక్క గంట

**కావలసిన మెటీరియల్:** బ్రౌన్‌షీట్లు, మార్కర్లు, టేపు

**అవసరమైన మెటీరియల్ :** ప్రజలు, ప్రభుత్వాల అంచనాల తేడా కలిగిన నోట్.

**వివరణ:-** గ్రూపు సభ్యులను చిన్న గ్రూపులుగా విభజించి ప్రజ ప్రభుత్వ అంచనాలకు గల తేడాలు గురించి చర్చించి బ్రౌన్ షీట్స్‌పైరాసి ప్రజెంటేషన్ చేయమనాలి. ప్రజంటేషన్స్ అనంతరం ఫెసిలిటేటర్ సమీకరణ చేసి దానికి సంబంధించిన నోట్ ఇచ్చి చదవమని అన్నింటిని వివరించాలి: తరువాత వారి అభిప్రాయాలు తెలుసుకుని సెషన్ ముగించాలి.

## సెషన్ :7

విషయం: ☞ సమీకరణ, ఫీడ్‌బ్యాక్, ముగింపు

**పద్ధతి:** ✿ ప్లీనరి, చిన్న గ్రూపు చర్చ, ప్రశ్నలు రాయడం

 ఒక్కటిన్నర గంట

**కావలసిన మెటీరియల్:** తెల్ల కాగితాలు

**వివరణ:** గ్రూపు సభ్యులందరిని చిన్న గ్రూపులుగా విభజించి గత మూడు రోజులుగా ఏ విషయాలు ఏ పద్ధతిలో చర్చించారు ఒక నివేదిక రూపంలో రాసి ప్రజెంట్ చేయమని చెప్పాలి. ఫీడ్‌బ్యాక్ కోసం కొన్ని ప్రశ్నలు తయారు చేసుకోవాలి

ఉదా:
1. శిక్షణపై మీ అభిప్రాయం
2. శిక్షణలో పద్ధతులు, వసతులు ఏవిధంగా వున్నాయి?
3. ఏ విషయాలు నేర్చుకున్నారు? వాటిని మీరు ఏ విధంగా ఫీల్డ్‌లో ఉపయోగిస్తారు?
4. భవిష్యత్తులో ఎలాంటి శిక్షణలు కావాలనుకుంటున్నారు?
5. శిక్షకులపై మీ అభిప్రాయం పేరు పేరున తెలియచేయండి;
6.మీరు ఇచ్చే సలహాలు సూచనలు తెలుపండి

పై విధమైన ప్రశ్నలు ఇచ్చి వాటికి సమాధానాలు రాసి ఫెసిలిటేటర్ తీసుకోవాలి. రాసిన వాటిపై సభ్యుల ముందు ఎటువంటి చర్చ చేయరాదు. అనంతరం అందరికి ధన్యవాదాలు తెలిపి శిక్షణ కార్యక్రమాన్ని ముగించాలి.

గమనిక: టాట్ (టి.వో.టి.) కార్యక్రమంలో ఫెసిలిటేటర్ ప్రతి సెషన్ ముగించిన తరువాత సంఘ సభ్యులకు ఏవిధంగా అదే అంశాన్ని తెలియచేస్తారు అన్నది చేయించాలి. దానిపై తగిన సలహాలను సంఘ సభ్యులు అర్థం చేసుకునే సులభ పద్ధతులను సభ్యులతో చర్చించి తెలియచేయాలి.